ఆలయ ఫిలిమ్స్
వీలు నామా
దర్శకత్వం
K.హేమాంబరధర రావు
నిర్మాతలు
M.K.రెడ్డి.....T.V.రెడ్డి

★ జగ్గయ్య

★ కృష్ణకుమారి

★ ప్రభాకరరెడ్డి

★ పద్మనాభం

★ గీతాంజలి

★ బాలయ్య

★ కుటుంబరావు

★ స్వర్ణ

★ జగ్గారావు

★ నారాయణస్వామి

★ బాబు

★ గాంధి

— అతిథి నటులు —

★ C. H నారాయణరావు

★ K. V. S. శర్మ

నిర్మాతలు :

M. K. రెడ్డి ★ T. V. రెడ్డి

దర్శకుడు :

K. హేమాంబరధరరావు.

రచన : పినిశెట్టి

పాటలు : సి. నారాయణరెడ్డి, దాశరధి. కొసరాజు.

నేపథ్యం : ఘంటసాల - సుశీల - జానకి
జమునా రాణి - యమ్. సత్యం.పి. నాగేశ్వరరావు

సంగీతం ! అశ్వద్ధామ

ఫోటోగ్రఫి : యమ్. జి. సింగ్

ఎడిటింగ్ : అంకిరెడ్డి

ఆర్టు : రాజేంద్రకుమార్ బి ఎ.

నృత్యం ! చిన్నీ. సంపత్

స్టిల్స్ : డి. రాధాకృష్ణమూర్తి

మేకప్ : పోతరాజు. నర్సింహులు. వీర్రాజు

దుస్తులు ! గాంధి. బాలకోటి. & సయ్యద్ బాకర్

పబ్లిసిటి : స్టూడియో యాప్‌కళా

ప్రెస్ పబ్లిసిటీ ! రేవతి

ప్రెస్‌రిలేషన్సు ! పిక్ న్యూస్

స్టంటు : రాఘవులు. అసిస్టెంటు; సత్తిబాబు & పార్టీ

ప్రొడక్షన్ మేనేజర్సు ! కృష్ణ. ఆనంద్ మోహన్

అసిస్టెంటు ఎడిటర్ ! గోపాలరావు

ఆర్టు అసిస్టెంటు ! దిలీప్ సింగ్

ఔట్‌డోర్ యూనిట్ ! ప్రసాద్ ప్రొడక్షన్స్ & చిత్రాలయ

స్టూడియో : వీనస్. విక్రమ్. విజయ. & న్యూటోన్

అసోసియేట్ డైరెక్టర్స్ ! కే. గోపాలకృష్ణ, వి. పి. లక్ష్మీ నారాయణ

కథా సంగ్రహం

?

వెండి తెరపై చూడండి!





★ పాటలు ★

—★—

పాట నెం. 1

రచన : దాశరధి   పాడినది : సుశీల

ఘోస్ట్ :

ఓరోరోరి ఓరోరోరి (నవ్వు)
ఎవరో ఏమో నిజం ఏమిటో
కనినా వినినా భయంగా వుందా
మనుషులకు
నేలమీద లేను నింగినుండి రాను
ఈచోటు విడిచి పోను నేనెవరినో
తీరని కోరికనో ॥ఓరో॥
తెలియని వేదననో
ఆరని ఆకలినో
చిక్కని చీకటినో
నేనంటే భయంగా వుందా మనుషులకు ॥ఓరో॥

పాట. 2

రచన : దాశరధి   పాడినది : జానకి

రీటా : ఈ నిషా ఈ కుషీ ఉండాలి హమేషా
ఆటలూ పాటలూ ఉంటేనే తమాషా

పువ్వువంటి యవ్వనాన్ని వృథా చేయకోయ్
నవ్వుతూ తుళ్ళుతూ మజా చేయవోయ్
అందరూ మెచ్చే బ్యూటీ
అందంలోనే పోటీ
నైటు క్లబ్బులో డ్యూటీ
జీవితాన వెరైటీ
ఉండాలి హమేషా
ఉంటేనె తమాషా ॥ఈనిషా॥


పెదవివద్ద మధుప్యాలా
మదిలో హాయ్ ప్రేమ జ్వాలా
చేతిలో డిటెక్టివ్ నవలా
చెంత అందాల బాలా
ఉండాలి హమేషా
ఉంటేనే తమాషా ॥ఈనిషా॥

పాట: 3

రచన : సి నారాయణరెడ్డి పాడినది : జమునా రాణి

రీటా : ఎక్కడలేని చక్కని పిల్ల ఇక్కడనే వుంది
ఎక్కడలేని చెక్కిలి రంగు ఇక్కడనే వుంది
వోవోయి ఇక్కడనేవుంది

దిక్కులు చూస్తే యేముంది
చుక్కలు చూస్తే యేముంది
చిక్కులు విప్పే టక్కులాడి ఇక్కడనేవుంది ॥ఎక్కడ॥





ఎన్నడు రాని కొత్తపిట్ట
తిన్నగ వచ్చి వాలింది
నవనవలాడే నన్నుచూసి కువకువ మంటుంది
వోవోయ్ కువకువ మంటుంది ॥ఎక్కడ॥
లేత వయసు వారైనా
తాత వయసు వారైనా
అందరు మెచ్చే అందమంతా ముందరనే వుంది
మీ ముందరనే వుంది ॥ఎక్కడ॥

పాట. 4

రచన : సి. నారాయణరెడ్డి పాడినది : సుశీల

రాధ : కనిపించని మనసులో వినిపించని పాట
వినిపించని పాటలో విరిసిన తోట - విరజాజుల బాట
అదే తోట తీగలవే
అదే బాట నీడలవే
ఐనా ఏదో ఒక అందం
అణువణువున వికసించె ॥కని॥
పువ్వులోని మెత్తదనం
ముల్లులోని చురుకుదనం
అన్నీ ఒకలాగే తోచె
కన్నెవలపు తెరతీసె ॥కని॥
మదిలోనే సోకింది
పెదవులపై తాకింది

పాట. 5

రచన : సి. నారాయణరెడ్డి పాడినది: ఘంటసాల & సుశీల

రాజు : అలాగే నీవు నిలుచుంటే
ఇలాగే నేను నిలుచుంటే
ఎలాగో వుంది లోలోన
బలేగా వుంది నాలోన

రాధ : అలాగే నీవు నిలుచుంటే
ఇలాగే నేను నిలుచుంటే
ఎలాగో వుంది లోలోన
బలేగా వుంది నాలోన

రాజు : చలాకీ బొమ్మ వంటాను
గులాబీ రెమ్మ వంటాను
మరేమని అందు నీవేళ
సనేశే సమీపించ రావేలా—సమీపించ రావేలా ॥అలాగే॥

రాధ : చాలాకీ బొమ్మ నంటావు
గులాబీ రెమ్మ నంటావు
అదేమో మాయ చేసేవు
అవేవో సరాగాలు చూసేవు సరాగాలు చూసేవు ॥అలాగే॥
కనులతో ఆడుకుందామా
కలలు కాపాడుకుందామా





హాయలుగా చెరువౌదామా
ఒహోహో కలిసి యెగసి పోదామా ॥అలాగే॥

పాట. 6

రచన: కొసరాజు పాడినది:యం.సత్యం—వి.నాగేశ్వర్రావు

పరిశోధనం : ఎదురుగా....
ఎదురుగా ఏదో ఉందీ
అరె ఏమో తెలియక వుంది
మైకం గమ్మి
లోకం అంతా
గిరగిర తిరుగుతువుందీ ॥ఎదురుగ॥

సన్యాసి : ఇందులో వుందీ జోరు
ఎక్కడా లేని హుషారు
కళ్ళు మూతబడి
కాళ్ళు తేలబడి
సరసాలకు దిగుతారు ॥ఎదురుగ॥

పరి : కింద వున్నదీ ఆకాశం
పైన వున్నదీ పాతాళం
రెంటికి నడుమా
ఒంటిగ నిలచీ చూస్తున్నాను ఖగోళం ॥ఎదురుగ॥
అంతు దెలిసె ఓ అమ్మాయి
అనుభవించవలె హాయి
అచ్చమైన ఓ దొరసానీ అందించే నీచేయి॥ఎదురుగ॥